లాజికల్ డయాగ్రమ్స్-2

పార్ట్-2

గ్రూప్ 2, సివిల్స్ తదితర కాంపిటీటివ్ పరీక్షల్లో లాజికల్ డయాగ్రమ్స్‌పై ప్రశ్నలు వస్తున్నాయి.


వీటిపై ప్రశ్న వచ్చినప్పుడు ముందు ప్రశ్నను జాగ్రత్తగా గమనించండి. ఇచ్చిన మూడు పదాలు లేదా కుటుంబాల మధ్య సంబంధం ఏ విధంగా ఉందో పరిశీలించండి. వాటి మధ్య సంబంధాలు కింది విధంగా ఉండవచ్చు.

- **ఒకటి మరొకదానిలో అంతర్భాగం కావచ్చు.**

ఉదా :

(1) హైదరాబాద్, జూబ్లీహిల్స్

(2) ఆటలు, హాకీ




- **మొదటిది రెండోదానిలో కొంతభాగం, రెండోది మొదటిదానిలో కొంతభాగం కావచ్చు.**

ఉదా :

1) మహిళలు, అక్షరాస్యులు

2) వివాహితులు, పురుషులు




- **ఒకదానికొకటి ఏమాత్రం సంబంధం లేకుండా ఉండోచ్చు.**

ఉదా : 1) కూరగాయలు, ఆకుకూరలు

2) ధనవంతులు, పేదవారు


3) మహిళలు, పురుషులు





గత సంచికలో కొన్ని లాజికల్ చిత్రాలను ఇచ్చాం. ఇప్పుడు మరికొన్ని చిత్రాలను పరిశీలిద్దాం.


కొన్ని ఉదాహరణలు


సూచనలు: కింద ఐదు లాజికల్ చిత్రాలు ఉన్నాయి. వాటి కింద ఇచ్చిన పదాలు లేదా కుటుంబాల మధ్య ఏ సంబంధం ఉందో కనుక్కొని దానికి సరైన చిత్రాన్ని గుర్తించండి. (వృత్త పరిమాణం, ఆ పదా లు లేదా కుటుంబాల పరిమాణాన్ని సూచించదు.)

(ఎ) 

(బి) 

(సి) 


(డి) 

(ఇ) 

1)విద్యార్థులు, ఆటగాళ్లు, ఆవులు

విద్యార్థుల్లో కొంతమంది ఆటగాళ్ళు ఉంటా రు. అలాగే ఆటగాళ్ళలో కొంతమంది విద్యా ర్థులు ఉంటారు. కానీ ఆవులు అనేది విద్యార్థు లకు, ఆటగాళ్ళకు సంబంధం లేనిది.


కాబట్టి సమాధానం (సి)



2)భారతదేశం, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

భారతదేశంలో ఒక భాగం ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్‌లో ఒక భాగం హైదరాబాద్.


కాబట్టి సమాధానం (ఎ)



3)పురుషులు, తండ్రులు, డాక్టర్లు

తండ్రులందరూ పురుషులే. కొంతమంది పురు షులు, కొంతమంది తండ్రులు డాక్టర్లుగా ఉన్నారు.


కాబట్టి సమాధానం (డి)



4)జేబు దొంగలు, హంతకులు, నేరగాళ్లు

జేబు దొంగలందరూ నేరగాళ్లే. అలాగే హంత కులందరూ నేరగాళ్లే. జేబు దొంగల్లో కొంత మంది హంతకులుంటారు. హంతకుల్లో కొంత మంది జేబు దొంగలుంటారు.


కాబట్టి సమాధానం (బి)



5)వస్తువులు, దుకాణం, మార్కెట్

మార్కెట్‌లో దుకాణాలుంటాయి. దుకాణంలో వస్తువులుంటాయి.


కాబట్టి సమాధానం (ఎ)



6)**వ్యక్తులు, వివాహితులు, ఉపాధ్యాయులు**

వివాహితులు అందరూ వ్యక్తుల్లో భాగమే. అలాగే ఉపాధ్యాయులు అందరూ కూడా వ్యక్తుల్లో భాగమే. వివాహితుల్లో కొంత మంది ఉపాధ్యాయులుంటారు. అలాగే ఉపాధ్యా యుల్లో కొంత మంది వివాహితులుంటారు.


కాబట్టి సమాధానం (బి)



7)**నగరం, కాలనీ, ఇల్లు**

నగరం లోపల కాలనీ ఉంటుంది. కాలనీ లోపల ఇల్లు ఉంటుంది.


కాబట్టి సమాధానం (ఎ)



8)**జంతువులు, సాధు జంతువులు, కుక్కలు**

సాధు జంతువులన్నీ జంతువుల్లో భాగమే. అదేవిధంగా కుక్కలన్నీ కూడా సాధు జంతు వుల్లో భాగమే. సాధు జంతువుల్లో కొన్ని కుక్కలుంటాయి. కుక్కల్లో కొన్ని సాధు జంతు వులుంటాయి.


కాబట్టి సమాధానం (బి)



9)మహిళలు, ఉద్యోగులు, మేకలు

మహిళల్లో కొంతమంది ఉద్యోగులుంటారు. అలాగే ఉద్యోగుల్లో కొంతమంది మహిళలుం టారు. మేకలు అనేవి పైరెండింటికీ ఏమాత్రం సంబంధం లేదు.


కాబట్టి సమాధానం (సి)



10) వైద్యులు, దంతవైద్యులు, పురుషులు

దంతవైద్యులందరూ వైద్యుల్లో భాగమే. వైద్యు ల్లో కొంతమంది పురుషులుంటారు. అలాగే దంత వైద్యుల్లో కొంత మంది పురుషులుం టారు.

కాబట్టి సమాధానం (డి)




11) పెంపుడు జంతువులు, పెంపుడు కుక్కలు, కుక్కలు

పెంపుడు కుక్కలన్నీ పెంపుడు జంతువులే. పెంపుడు కుక్కలన్నీ కుక్కలే. పెంపుడు జంతు వుల్లో కొన్ని


కుక్కలుంటాయి.

కాబట్టి సమాధానం (ఇ)



12) విద్యార్థులు, చెస్ క్రీడాకారులు, గ్రహాలు


విద్యార్థుల్లో కొంతమంది చెస్ క్రీడాకారులుం టారు. అలాగే చెస్ క్రీడాకారుల్లో కొంతమంది విద్యార్థులుంటారు. ఈ రెండింటికీ సంబంధం లేనిది గ్రహాలు. కాబట్టి సమాధానం (సి)



13) వాస్తవ సంఖ్యలు, పూర్ణ సంఖ్యలు, సహజ సంఖ్యలు

సహజ సంఖ్యలన్నీ పూర్ణ సంఖ్యలే. అలాగే పూర్ణ సంఖ్యలన్నీ వాస్తవ సంఖ్యలే.

కాబట్టి సమాధానం (ఎ)



14) ఉపాధ్యాయులు, పట్టభద్రులు (Graduates), నిరక్షరాస్యులు

ఉపాధ్యాయుల్లో కొంతమంది పట్టభద్రులు ఉంటారు. అలాగే పట్టభద్రుల్లో కొంతమంది ఉపాధ్యాయులు ఉంటారు. ఈ రెండు కుటుం బాలకు చెందనివారు నిరక్షరాస్యులు.

కాబట్టి సమాధానం (సి)

